
ప్రజాజ్యోతి
నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
ఆదివారం | 5 | మే | 2024
పేజీలు: 8

## కాంగ్రెస్‌లో చేరిన ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి





నల్లగొండ మే 04(ప్రజాజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీని వీడి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యులు దీపాదాస్ మున్షీ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో దయాకర్ రెడ్డి కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ఎన్నికల విధుల నిర్వహణకై
# నాణ్యమైన శిక్షణ



విధులు నిర్వహించే ఉద్యోగులు ఫెసిలిటేషన్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.
శిక్షణాలకు హాజరుకాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ.
ఫెసిలిటేషన్ సెంటర్లలో చేసిన ఏర్పాట్లకు ఉద్యోగుల అభినందనలు.
జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు.

సూర్యాపేట కలెక్టరేట్,మే 04(ప్రజాజ్యోతి):లోక్ సభా ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు,సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌కై ఫెసిలిటేషన్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు సూచించారు.శనివారం స్థానిక ఎస్.వి ఇంజనీరింగ్ కళాశాలలో సూర్యాపేట నియోజక వర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణ సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులు అలాగే ఉద్యోగులు,సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ వినియోగానికై ఏర్పాటు చేసిన పేసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజక కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకై పి.ఓ, ఏ.పి.ఓ లకు మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.అయా నియోజక పరిధిలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు,ఈ నెల 3 నుండి 8 వరకు ఏర్పాటు చేసిన కేంద్రాల్లో తమ పోస్టల్

..మిగతా 2లో

### రెండవ విడత ఈవీఎంల
## రాండమైజేషన్ పక్రియ

2



## బూర ఒంటరి కాదు..
## బిజెపిలో అందరూ సింహాలే..

పదవులు మీకు.. వెట్టిచాకిరి మాకా..
బిజెపి 400 పక్కా.. మొత్తం 543ఎంపి స్థానాల్లో
50గెలవదు కాంగ్రెస్
చౌటుప్పల్ లో విజయసంకల్ప సభ.. హాజరుకానున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా
బిజెపి భువనగిరి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

2



## ఎలక్షన్ తర్వాత కాంగ్రెస్ లోకి
## 20 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**బీఆర్ఎస్, బీజేపీలకు డిపాజిట్లు కూడా రావు మంత్రి ఉత్తమ్**



మఠంపల్లి మే 4 ప్రజా జ్యోతి: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలకు డిపాజిట్లు కూడా రావని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బీజేపీ పార్టీ మతాల మధ్య చిచ్చుపెట్టి మతతత్వ రాజకీయాలు చేస్తుందన్నారు. శనివారం మఠంపల్లి మండల కేంద్రంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సభలో పాల్గొని మాట్లాడారు.20 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని,దీంతో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగైపోతుందన్నారు.లోక్ సభ ఎన్నికల తర్వాత 20 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరతారని పౌరసరఫరాలు, నీ టిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.మఠంపల్లి మండలంలో ఉత్తమ్ ఎన్నికల

..మిగతా 2లో



# ఎన్నికల విదుల నిర్వహణకై నాణ్యమైన శిక్షణ

**మొదటి పేజీ తరువాయి...**

బ్యాలెట్ ఓటును సద్వినియోగం చేసుకోవాలని అలాగే ఇప్పటి వరకు దాదాపు 275 వరకు ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని పేర్కొన్నారు.అదేవిదంగా ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల శిక్షణా తరగతులు హాజరు కానీ సిబ్బందికి చివరి అవకాశంగా ఈ నెల 7 న ఉదయం 10 గంటలకు సూర్యాపేటలో ఎస్.వి ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణకు హాజరు కావాలని లేనియెడల ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తిసుకోబడునని సూచించారు.ఫెసిలిటేషన్ సెంటర్లో ఎన్నికల సిబ్బంది కొరకు ఉద్యోగులకు చేసిన ఏర్పాట్ల పట్ల సూర్యపేట ఆర్డీవో ను తాసిల్దార్ చేసిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాదవ రావు,తహశీల్దార్లు సూర్యాపేట శ్యామ్ సుందర్ రెడ్డి,చివ్వేంల కృష్ణయ్య,పెన్ పహాడ్ మహీందర్ రెడ్డి ఎన్నికల విభాగం సిబ్బంది,ఎస్.ఎల్.ఎం.టి లు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ తర్వాత కాంగ్రెస్ లోకి 20 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు



**మొదటి పేజీ తరువాయి...**

ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారని అన్నారు.బీఆర్ఎస్, బీజేపీలకు ఈ ఎన్నిక ల్లో డిపాజిట్లు కూడా రావని అన్నారు.బీజేపీ మతాల పేరుతో రాజకీయం చేస్తున్నదని వి మర్శించారు.ఆ పార్టీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దవుతాయని స్పష్టం చేశారు.ఎలక్షన్లు అయిపోయిన తర్వాత బీఆర్ఎస్ కనుమరుగవడం ఖాయమని అన్నారు.ఎన్నికలు అయిపోగానే అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని,ఇల్లు లేని పేదలకు ఇల్లు మంజూరు చేయించి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు.నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని ఐదు లక్షల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, నల్గొండ డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బూర ఒంటరి కాదు..

# బిజెపిలో అందరూ సింహాలే..

**పదవులు మీకు.. వెట్టిచాకిరి మాకా..**
**బిజెపి 400 పక్కా.. మొత్తం 543ఎంపి స్థానాల్లో 50గెలవదు కాంగ్రెస్**
**చౌటుప్పల్ లో విజయసంకల్ప సభ..**
**హాజరుకానున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా**
**బిజెపి భువనగిరి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్**



చౌటుప్పల్ మే 4 (ప్రజా జ్యోతి ) బూర ఒంటరిగా తిరుగుతున్నాడు.. నాయకుల సహకారం లేదని విమర్శించడం మానుకోవాలని.. బూర ఒంటరి కాదు.. బిజెపి పార్టీలో ప్రతి నాయకుడు సింహమేనని.. సింహం సింగిల్ గానే వస్తుందని బిజెపి భువనగిరి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నరసయ్య గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లింగోజిగూడెం గ్రామంలోని ఎన్ హెచ్ 9 లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ బిజెపి నాయకులంతా తన వెంటే ఉన్నారని, మీడియా సాక్షిగా అందరూ మీ ముందే ఉన్నారన్నారు. దేశంలోనే అత్యధిక జిల్లాల పరిధిలో, 62మండలాల్లో, 21వేల బూతులతో అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గం భువనగిరి ఆనం అన్నారు. అన్నారు భువనగిరిలో బిజెపికి ఓటు బ్యాంకు లేదని క్యాడర్ లేదని లీడర్లు లేరని చెప్పిన కాంగ్రెస్ తాను నామినేషన్ వేశాక భయపడిందని, తనను ఓడించడమే లక్ష్యంగా సీఎం, మంత్రి, ఆరుగురు ఎమ్మెల్యేలతో దిగారని ఆరోపించారు. చాలా చాలా డైలాగులు చెప్తున్నారని, కానీ బిజెపి బీఆర్ఎస్ లలో ఒక్కొక్క అభ్యర్థి ఉంటే, కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరు అభ్యర్థులు ఉన్నారని ఎద్దేవా చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనకు మంత్రి పదవి వస్తుందని సీఎం భ్రమలో పెట్టారని, కోమటిరెడ్డి బ్రదర్స్ ను త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి పక్కన పెట్టడం ఖాయమని, కోమటిరెడ్డి నాకు శ్రేయోభిలాషి కాబట్టి చెబుతున్నానన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని గతంలో అవహేళనగా మాట్లాడిన వీడియోలు ఇంకా ప్రచారంలోనే ఉన్నాయని, రాజకీయ అవసరాల కోసం దిగజారడం, మంత్రి పదవి కోసం నీచ రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. రాజగోపాల్ రెడ్డి 4పర్యాయాలు పదవులు చేపట్టాడని, 2009లో ఎంపీగా నామినేషన్ దాఖలు చేసిన సమయంలో ఆయన ఆస్తి రూ.19కోట్లు అని, ప్రస్తుతం ఆస్తి విలువ వందల కోట్లకు చేరిందని ఆరోపించారు. తాను ఒకసారి ఎంపీగా చేశానని, తన పనులపై శ్వేత పత్రం విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నానని, మీరు చేసిన పనులపై శ్వేత పత్రం విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రి పదవులు మీకేనా, బీసీలు వెట్టి చాకిరీ చేయడానికి ఉన్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజగోపాల్ రెడ్డి కుల, మతాలకు అతీతంగా పని చేసే వ్యక్తి అయితే, భువనగిరి స్థానంలో నాయకులకు ఎందుకు అవకాశం ఇవ్వలేదో ప్రజలకు చెప్పాలన్నారు. చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏమైంది, శివన్న గూడెం నిర్వాసితులకు రూ.10లక్షల నష్టపరిహారం ఇచ్చారా, ఇబ్రహీంపట్నంలో 250గజాల ఇళ్ల స్థలాలు ఇచ్చారా, ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు ఇచ్చారా అంటూ ప్రశ్నల బాణాలు సంధించారు. సొంత గ్రామమైన బ్రాహ్మణవెల్లంలలో 2007లో శంకుస్థాపన చేసిన ప్రాజెక్టు నేటికీ కూడా పూర్తి చేయడం చేత కాలేదని దుయ్యబట్టారు.

### ఈనెల 6న బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రాక

చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తంగడపల్లి గ్రామ పరిధిలోని ముసుకు మధుసూదన్ రెడ్డి గ్రౌండ్ లో ఈ నెల 6వ తేదీన విజయ సంకల్ప సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ భారీ బహిరంగ సభకు బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరవుతారన్నారు. బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో పాశం భాస్కర్, నాగం వర్షిత్ రెడ్డి, చాడ సురేష్ రెడ్డి, తాడూరి శ్రీనివాస్, గూడూరు నారాయణ రెడ్డి,పొనుగోటి పాపారావు, బంధారపు లింగస్వామి,బిజెపి మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రమణ గోని శంకర్, మండల అధ్యక్షుడు చినుకుని మల్లేశం యాదవ్, మున్సిపల్ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత ఈవీఎంల

# రాండమైజేషన్ ప్రక్రియ



నల్లగొండ మే 04(ప్రజాజ్యోతి): శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ సమక్షంలో రెండవ విడత ఈవీఎంల రాండమైజేషన్ నిర్వహించడం జరిగింది. పార్లమెంటు ఎన్నికలలో పోటీలో ఉన్న రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థుల సమక్షంలో నిర్వహించిన ఈ రాండమైజేషన్ సందర్భంగా నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన పోటీ లో ఉన్న అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేశారు. నల్గొండ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా బ్యాలెట్ యూనిట్లు కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్ల రాండమైజేషన్ ప్రక్రియలో ఎటువంటి సందేహాలు లేవని పోటీ లో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్లు తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఏ ఆర్ ఓ లతోపాటు, బిఆర్ఎస్ అభ్యర్థి ఏజెంట్ పంకజ్ యాదవ్, బి ఎస్ పి ఏజెంట్ శ్రీను, డి.ఎస్.పి ఏజెంట్ లింగయ్య, స్వతంత్ర అభ్యర్థులు చొల్లేటి ప్రభాకరాచారి, పాలకూరి రవి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ నవభారత్ డిగ్రీ అండ్,పీజి కళాశాల,ఫేర్ వెల్ అండ్ ఫ్రెషర్స్ డే వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ సుకుమార్ రెడ్డి**





భువనగిరి,మే 4 (ప్రజాజ్యోతి): భువనగిరి పట్టనంలోని శ్రీ నవ భారత్ డిగ్రీ %డ% పీ.జి కళాశాల ఫ్రెశర్స్%డ% ఫేర్వెల్ వేడుకలు,ఏ ఆర్ గార్డెన్స్ లొ ఘనంగా నిర్వహిచడం జరిగింది.ఇందులో భాగంగా సీనియర్ విద్యార్దులు జూనియర్స్ కు స్వాగతం పలికారు.అలాగె జూనియర్ విద్యార్దులు,సీనియర్స్ కు వీడుకోలు,పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మెన్ డాక్టర్,వి,సుకుమార్ రెడ్డి , కరస్పొండెంట్ ఎం సుభాష్ రెడ్డి డైరెక్టర్,పి,నరసింహ రెడ్డి లు హాజరై విద్యారుల భవిష్యత్ కు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్బంగా,కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్,ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ యువత ఒక లక్ష్యాన్ని ఎన్నుకొని ఆ మార్గంలో కష్టపడితే జీవితంలో గొప్ప,వ్యక్తులుగా స్తిరపడి వారి తల్లిదండ్రులకు,మరియు కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని విద్యార్దులకు తెలియజేశారు. అనంతరం,విద్యార్థులు తమ ఆట పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ ఎల్లెష్,అకాడమిక్ కోఆర్డినేటర్ రమేష్,అధ్యాపకులు పద్మ, శ్రీధర్,సంతోష్, శంకర్, సాత్విక,నవనీత,భావిక,ధరణి, స్పందన,ఫూల్ చాంద్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# విజయ సంకల్ప సభను విజయవంతం చేయాలి

**బిజెపి మునుగోడు నియోజకవర్గం కన్వీనర్ దూడల బిక్షం గౌడ్**



చౌటుప్పల్ మే 4 ( ప్రజా జ్యోతి ) ఈ నెల 6వ తేదీన బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన విజయ సంకల్ప సభను విజయవంతం చేయాలని బిజెపి మునుగోడు నియోజకవర్గం కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం తంగడపల్లి గ్రామ పరిధిలోని ముసుకు మధుసూదన్ రెడ్డి గ్రౌండ్ లో 6న భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. బిజెపి ఎంపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నిర్వహించనున్న విజయ సంకల్ప బహిరంగ సభకు బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరవుతున్నారన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధి నుంచి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.



# ఘనంగా నాభి శిల బొడ్రాయి మొదటి వార్షికోత్సవం



పెన్ పహాడ్ ప్రతినిధి మే 4 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో గత సంవత్సరం నాభిశిల బొడ్రాయి, శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణం గరుడ స్తంభం ప్రతిష్టించి మొదటి సంవత్సరం పూర్తి కావడంతో గ్రామంలోని ప్రజలు ఘనంగా మొదటి వార్షికోత్సవ పండుగ జరుపుకున్నారు. ఈ పండుగకు గ్రామ పెద్దలు కుల పెద్దలు ఆధ్వర్యంలో వేద పండితులు వారణాసి భాస్కర్ శర్మ వేదమంత్రాలతో మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాం రెడ్డి దంపతులు , ఎంపీటీసీ సభ్యులు జూలకంటి వెంకట్ రెడ్డి. పూజలో పాల్గొన్నారు.గ్రామ ప్రజలు జల బిందెలతో జలాభిషేకం చేసి బోనాలు చెల్లించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు బంధుమిత్రులు అధికసంఖ్యలో పాల్గొన్నారు

# మతోన్మాద బిజెపిని ఓడించండి

**కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంటు అభ్యర్థి కు దూరు రఘువీర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించండి.**




కోదాడ టౌన్ మే 4 ( ప్రజా జ్యోతి): పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించి లౌకిక ప్రజాస్వామిక శక్తులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుమేదరమెట్ల వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పాం సీతయ్యపిలుపునిచ్చారు.శనివారం కోదాడ పట్టణంలోని సుందరయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. బిజెపి 10 సంవత్సరాల పాలనలో పేదలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. ప్రశ్నించే గొంతులపైఅక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పినమోడీప్రభుత్వం ఇచ్చిన మాటనునిలబెట్టుకోలేదన్నారు.నల్లధనం తెచ్చి ప్రతి ఎకౌంట్లో 12 లక్షల రూపాయలు జమ చేస్తామని చెప్పినేటికీచేయలేదన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం నిర్వీర్యం చేస్తూ అక్రమంగా అప్పనంగా అంబానీ,అదాని లకు కట్టబెడుతుందని ఆరోపించారు. పేద ప్రజలపై నిత్యవస వస్తువుల భారం మోపిందన్నారు. కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి కార్మిక వర్గానికి తీరని నష్టం చేకూర్చిందన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. రైతాంగం ఏడాది పాటు పోరాటం చేసి సాధించుకున్న డిమాండ్లను నేటికీ పరిష్కారం చేయలేదు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం కార్పొరేట్ శక్తులకు అమ్మింది అన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపినాయకులుపదేపదేచెబుతున్నారని రాజ్యాంగం స్థానంలో మనువాద రాజ్యాంగాన్ని తీసుకొస్తామని చెప్పడం ఎంతవరకుసబబుఅన్నారు. దేశంలో మహిళలకురక్షణకరువైందన్నారు.నల్లగొండ పార్లమెంటు అభ్యర్థికు దూరు రఘువీర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.



# స్టడీ మెటీరియల్ పంపిణి

కోదాడ టౌన్ మే 4 (ప్రజా జ్యోతి): కోదాడపట్టణంలోని ఎమ్మెస్ కళాశాల వేదికగా ఆస్క నిర్వహిస్తున్న టీఎస్ఆర్జెసి పాలీసెట్ ఉచిత కోచింగ్ సెంటర్ కు ౹ౕ సీతారాములు జ్ఞాపకార్థం, కుమారుడు కుౕ౹ నాగరాజు ఉచిత మెటీరియల్ను పంపిణీ చేసినట్లు ఆస్క అధ్యక్షులు బలుగూరి స్నేహ దుర్గయ్య శనివారం తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో విజయం సాధించాలంటే సబ్జెక్టు మీద అవగాహన పెంచుకోవడంతో పాటు సబ్జెక్టు ను ఎప్పటికప్పుడు పరీక్షల ద్వారా అంచనా వేసుకుంటూ తదనుగుణంగా కష్టపడి సబ్జెక్టు నాలెడ్జ్ ను పెంచుకోవాలని, ఈ కోచింగ్ సెంటర్ అందించే నాణ్యమైన సబ్జెక్టును భవిష్యత్తును నిర్మించుకోవడంలో ఉపయోగించుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో ఆస్క ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు , కోర్స్ కోఆర్డినేటర్ గంధం బుచ్చారావు, ఫ్యాకల్టీ చెరుకుపల్లి కిరణ్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

# భువనగిరి కిలా పై బూర నరసయ్య

**గౌడ్ జెండా ఎగరవేయడం ఖాయం**

నార్కట్ పల్లి మే 4( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు కొరివి శంకర్ ఆధ్వర్యంలో రాబోయే పది రోజుల కార్యచరణ గురించి బూత్



స్థాయి కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్ అసెంబ్లీ కోకన్వీనర్ మాదూరి ప్రభాకర్ రావు పాల్గొని జరగబోయే ఎన్నికలలో భువనగిరి పార్లమెంట్ గెలుస్తున్నామని పార్లమెంటు ప్రజల వ్యక్తపరుస్తున్నారని ప్రతి కార్యకర్త కంకణవంతుడై పని చేయాలని సూచన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్ జిల్లా నాయకులు పాల్వాయి భాస్కర్ రావు చలమల సత్తిరెడ్డి నడింపల్లి శ్రావణ్ కుమార్ మెడ బోయిన శ్రీనివాస్ యాదవ్ పంగా విజయ శంకర్ వడ్డేగోనిరామలింగం మండల నాయకులు వనం శంకర్ అక్కెనపల్లి సత్తయ్య ఉడతల శ్రీనివాస్ పిట్టల నాగన్న చేరుపల్లి జయసింహ కట్టంగూరు శ్రీహరి చేపూరి రాజు తులసి మహేష్ బద్దం ప్రకాష్ రెడ్డి శివకుమార్ శ్రీపతి రాకేష్ నడింపల్లి పార్థసారథి జింకులు లింగస్వామి పుల్ల రాజేంద్రరెడ్డి రూపన సతీష్ పనస ఉపేందర్ అంతటి రవి పాలకూరి రమేష్ రావుల తిరుమలేష్ మల్లపోయిన రామలింగం జేరిపోతుల లింగస్వామి కల్లూరు కార్తీక్ మిడిదొడ్డి లింగస్వామి కాబట్టి సత్తయ్య బేక్కంటి గణేష్ అలుగుబెల్లి శ్రీనివాసరెడ్డి మునుగోడు ప్రసాద్ ఏర్పుల పరమేష్ కొత్త మహేష్ ఉడుతల శంకర్ పన్నాల వేణుగోపాల్ రెడ్డి పలగొల్ల సతీష్ సైదులు బుర్రి ప్రవీణ్ కట్ట ప్రవీణ్ రెడ్డి పంజాల శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**రఫీయొద్దీన్ ఘోరి**
**చామల గెలుపు కోసం ప్రతి ముస్లిం మైనార్టీ సోదరులు కృషి చేయాలి.**




భువనగిరి,మే 4 (ప్రజాజ్యోతి): ముస్లిం మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్య మవుతుందని,అందుకు ప్రతి ముస్లిం మైనార్టీలు రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి రఫీయొద్దీన్ ఘోరి అన్నారు.శనివారం భువనగిరి పట్టణ కేంద్రం లో దీప్తి హెూటల్ లో జరిగిన మైనారిటీ మీటింగ్ కు హాజరై మాట్లాడారు.గతంలో డాక్టర్ వైఎస్సార్,రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం,4%రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా మన పేద ముస్లింలు ఎంతోమంది డాక్టర్లు, ఇంజనీర్లు,అయ్యారని గుర్తు చేసారు.కెసిఆర్ బీఆర్ఎస్ ముస్లింలకు 12 శాతం రిజ ర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి తొమ్మిదేళ్ళ ముస్లిం మైనార్టీలకు,ఇచ్చిన హామీని నెరవేర్చలేదని,బీజేపీ సైతం ముస్లిం మైనార్టీలకు తీవ్ర అన్యాయం చేస్తు దేశంలో 370 ఆర్టికల్,సీ ఏ ఏ,ఎన్ ఆర్ సి కోడ్ లు అమలు చేస్తూ రాజ్యాంగం రద్దు చేయాలనే కుట్ర చేస్తూ,ముస్లీం సోదరులకు ఎలాంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించలేదని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లిం సోదరులకు అనేక సంక్షేమ,ఫలాలు అందాయని గుర్తు చేశారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి ముస్లిం మైనార్టీ సోదరులు అండగా నిలిచి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## విద్యుత్ ఘాతంతో మహిళ మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



మిర్యాలగూడ, మే 04, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని సుందర్ నగర్ లో శనివారం విద్యుత్ ఘాతంతో మహిళ గుంజ ఎంకమ్మ (46) మృతిచెందగా,ఆమె బంధువు ఆలకుంట్ల రమాదేవి తీవ్ర గాయాల పాలైన సంఘటన జరిగింది. ఒకటో పట్టణ ఎస్సై శ్రీను నాయక్ తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు ఎంకమ్మ కూలి పనులు చేసే కార్మికురాలు,వేసవి కాలం కావడంతో తెల్లవారుజామునే పనులకు వెళ్లేందుకు దుస్తులు ఉతికి ఇనుప (దండెం )తీగలపై తడి దుస్తులు ఆరవేసేందుకు ప్రయత్నిస్తుండగా, అప్పటికే తీగలకు విద్యుత్ ప్రసరిస్తుండటంతో విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడేమృతి చెందిందని,ఆమెను కాపాడే ప్రయత్నంలో సమీప బంధువు రమాదేవి విద్యుత్ షాక్ కు గురై తీవ్ర గాయాల పాలు కావడంతో గమనించిన బంధువులు మెరుగైన చికిత్స నిమిత్తం నల్లగొండ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి భర్త దుర్గారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కాంగ్రెస్ సేవాదళ్ మిర్యాలగూడ మండల అధ్యక్షురాలిగా పరమేశ్వరి



మిర్యాలగూడ, మే 04, ( ప్రజా జ్యోతి ): కాంగ్రెస్ పార్టీలో భాగమైన సేవాదళ్ మిర్యాలగూడ మండల అధ్యక్షురాలిగా మిర్యాలగూడ పట్టణంలోని సీతారాం పురానికి చెందిన ఆకుల పరమేశ్వరిని నియమిస్తూ శనివారం కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.

## దామరచర్లలో ఘనంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ, మే 04, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) పుట్టినరోజు సందర్భంగా శనివారం దామరచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దామరచర్ల గ్రామ పంచాయతీ సిబ్బందికి ఉచితంగా కూరగాయలు పంపిణీ చేశారు. దామరచర్ల సెంటర్లో మజ్జిగ ప్యాకెట్ పంపిణీ చేపట్టారు.ప్రాథమిక వైద్యశాలలో రోగులకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగు నాయక్,ఎంపీపీ నందిని రవితేజ, మాజీ సర్పంచులు బంటు కిరణ్, అంజిరెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహరెడ్డి, ధనావత్ సిద్ధు నాయక్, కిషన్ నాయక్, శ్యామ్ సుందర్ రెడ్డి,మన్నెం నాగయ్య, మోహన్ నాయక్, ఓర్సు వెంకటేశ్వర్లు,పరంగి సురేష్,కోటి రెడ్డి,యూత్ గాలం వేణు, మధు యాదవ్,సందీప్, తదితరులు పాల్గొన్నారు.



## చింతకుంట్ల, రామునిగుండ్ల తండా గ్రామాల బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరిక

**ఎంపిటిసి మరియు ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలునాయక్ సమక్షంలో చేరికలు**



కొండమల్లేపల్లి మే 04 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండలంలోని చింతకుంట్ల మరియు రామునిగుండ్ల తండా నుండి 40 కుటుంబాలు కొండమల్లేపల్లి మండల ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి మరియు కోల్ ముంతల్ పహాడ్ ఎంపిటిసి రామావత్ రాణి రాజు నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సమక్షంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని లక్ష్య ఓట్ల మెజార్టీతో గెలిపియలని వారు తెలిపారు.పార్టీలో చేరినవారిలో నీలకంఠం వెంకటయ్య, పెద్ది రాము లు, దాసరి ఆంజనేయులు, శవ్వ కొండలు, రామావత్ సురేష్, జానూ, రాము, ధన్ కోటి, రాజు తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమం లో పార్లమెంట్ కో ఆర్డినేటర్ యం .ఏ సిరాజ్ ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,పసునూరి యుగంధర్ రెడ్డి,ఎంపిటిసి రాణి రాజు నాయక్, గంధం సురేష్ ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడవత్ మంగ్య నాయక్,లాలు నాయక్, ఇస్లావత్ సురేష్, అంజి,వస్రం,శక్రు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## చదువులమ్మకు సన్మానం

భూదాన్ పోచంపల్లి, మే 04 (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో 10/10 సాధించిన సిద్దగోని శ్రీతేజ భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలోని ముక్తపుర్ తన స్వగ్రామంలో మాజీ సర్పంచ్




దారెడ్డి మల్లారెడ్డి మునుకుంట్ల భానుచంద్రం గౌడ్ శనివారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాగే ముందు ముందు ఇంకా మంచిగా చదువుకొని పుట్టిన ఉరుకు కన్న తలిదండ్రులకు పెరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించలని కొనియాడారు. పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నకేషవ దేవస్థానం మాజీ ఛైర్మన్ నక్కల రాజిరెడ్డి బండారు బుచ్చిరెడ్డి బిఅరెస్ పట్టణ ఉపాధ్యక్షుడు కొండమడుగు రోషన్ జక్కలి ఐల్లయ్య యాదవ్ దొరగాండ్ల బాలకృష్ణ తలిదండ్రులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించండి

**కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ**



నల్లగొండ మే 04(ప్రజాజ్యోతి): శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయావరణంలోని ఉదయాదిత్య భవన్లో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా నియమించిన ఎన్నికల సూక్ష్మ పరీక్షలకుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి హాజరయ్యారు. పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల విధులు చాలా కీలకమని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన సూచించారు. ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకునెందుకు పోలింగ్ కేంద్రం లో గుర్తుగా చూపించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన 12 గుర్తింపు కార్డులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ఎన్నికల సంఘం సవరించిన పోలింగ్ సమయాలపై సైతం ( ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు) అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న సందర్భంలో ఏమైనా సందేహాలు, అనుమానాలు వచ్చినట్లయితే తన నెంబర్ 7337046757 కి కాల్ చేయాలని తెలిపారు. ప్రతి సూక్ష్మ పరిశీలకులు బాగా పనిచేసి పార్లమెంటు ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, పార్లమెంట్ ఎన్నికల శిక్షణ నోడల్ ఆఫీసర్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్, మాస్టర్ ట్రైనర్ డి. బాలు, తదితరులు హాజరయ్యారు.



# సోషల్ మీడియాపై నిఘా పెంచాలి

**కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి.ఎస్.వెంకట్రావు.**

సూర్యాపేట కలెక్టరేట్,మే 04(ప్రజాజ్యోతి):లోక్ సభ ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియాలో ఎన్నికలపై వచ్చే పోస్టులను క్షుణ%శీ%గా పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.సోషల్ మీడియాలో నల్గొండ,భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గాలకు సంబంధించిన పోటీ చేసే అభ్యర్థులు విమర్శించే విదంగా పోస్టులు చేయరాదని అలా చేసినచో అట్టి గ్రూప్ అడ్మిన్ పై తగు చర్యలు తీసుకోబడతాయని కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్ ద్వారా పోస్టులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.సోషల్ మీడియా ప్రచారం పై ముందస్తు అనుమతులు తీసుకోవాలని తెలిపారు. పెయిడ్ న్యూస్,పెయిడ్ ఆర్టికల్స్



ఎప్పటికప్పుడు గుర్తించి వ్యయాన్ని అభ్యర్థి ఖాతాలో జమ చేయాలని సూచించారు.అదేవిదంగా జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని చెక్ పోస్ట్ లలో గట్టి నిఘా పెంచాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.బ్యాంకర్లు డిజిటల్ లావాదేవీలు అలాగే బ్యాంక్ లావాదేవీలు అలాగే పోస్టల్ శాఖ ద్వారా జరిగే లావాదేవీలపై గట్టి నిఘా ఉంచాలని పేర్కొన్నారు.ఎఫ్.ఎస్.టి,ఎస్.ఎస్.టి టీములు మరింత ముమ్మర తనిఖీలు చేయాలని సూచించారు.తనిఖీలలో భాగంగా స్వాధీనం చేసుకున్న వాటికి రసీదు అందజేయాలని అలాగే బాధితులు ఇబ్బందులు పడకుండా ఆధారాలు చూపితే అందచేయాలని సూచించారు.జిల్లాలో 32 బృందాలు విధుల్లో ఉన్నారని,జిల్లా అంతటా మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులో ఉందని ప్రజలు పూర్తిగా సహకరించాలని అన్నారు.జిల్లాలో ఇప్పటివరకు నగదు రూ.277.38 లక్షలు,మద్యం 37369.21 లీటర్ల విలువ రూ.149.16 లక్షలు,46 వాహనాల విలువ రూ.24.56 లక్షలు,బంగారం,ఇతర ఆభరణాల విలువ రూ.121.43 లక్షలు ఇతర వస్తువుల విలువ రూ.93.51 లక్షలు మొత్తం 666.04 లక్షలు ఉంటుందని కలెక్టర్ తెలిపారు.



## ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు

చిట్యాల మే 04(ప్రజాజ్యోతి): చిట్యాల పట్టణంలో గుత్తా సుఖేందర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో చిట్యాల, ఉరుమడ్ల బిఆర్ఎస్ కార్యకర్తలు దాదాపు 100 మంది పార్టీకి రాజీనామా చేసి గుత్త అమిత్ రెడ్డి ఆధ్వర్యంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీ లో కొత్త నాయకులు పాత నాయకులు కలిసి పనిచేయాలని కోరారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలలో నకిరేకల్ నియోజకవర్గ నుండి అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన దానికన్నా ఎక్కువ మెజార్టీ ఇవ్వాలని కోరారు పార్టీలో చేరినివారు ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ నెంబర్ పాటి మాధవరెడ్డి, తెరట్టుపల్లి హనుమంతు శీలా సత్యనారాయణ,మారగోని రమేష్,చినపాక నాగరాజు,పోకల అచ్చాలు మొదలగు నాయకులు ఉరుమడ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు పార్టీలో చేరడం జరిగింది. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు పోకల దేవదాస్, జడల చిన్న మల్లయ్య, ఎద్దులపూరి కృష్ణ, కోనేటి యాదగిరి, సైదులు, రంగ వెంకన్న, ఎండి ఇబ్రహీం, బొబ్బిలి రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రజెండాను ఆశీర్వదించండి

భూదాన్ పోచంపల్లి, మే 04 (ప్రజాజ్యోతి): భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సిపీఎం పార్టీ ఎంపీ అభ్యర్థి ఎండి జాంగిర్ ను భారీ మెజారిటీతో గెలిపించి ఎర్రజెండాను ఆశీర్వదించాలని మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో సీపీఎం గెలుపును కాంక్షిస్తూ మండలంలో ప్రచార జాతను ప్రారంభించి పట్టణ కేంద్రంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి నిర్మూలన కోసమై పోరాడిన చరిత్ర ఉన్న ఎర్రజెండా నాయకత్వంలో పనిచేస్తున్న బోనగిరి పార్లమెంట్ ఎంపీ సీపీఎం అభ్యర్థి జాంగిర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు కోట రామచంద్రారెడ్డి మంచాల మధు పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య జగన్ తదితరులు పాల్గొన్నారు.



## చామల గెలుపు నల్లేరు మీద నడకే:ఎమ్మెల్యే వేముల వీరేశం



చిట్యాల మే 4(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల పట్టణంలో శనివారం భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును కోరుతూ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం గడపగడప ప్రచారం నిర్వహించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము రాష్ట్రంలో ఏర్పాటు అయిన నుండి ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది ముఖ్యంగా ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలో అమలు చేసి ఆరోగ్యానికి కోసం దరఖాస్తులు తీసుకొని పేద ప్రజల అభివృద్ధికి పాటుపడుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలి అని అన్నారు ముఖ్యంగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో నకిరేకల్ శాసనసభ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎక్కడ తమతో పోటీలో దరిదాపులో లేరని చామల గెలుపు నల్లేరు మీద నడికే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, సీనియర్ కాంగ్రెస్



నాయకులు పోకల దేవదాసు, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, జడల చిన్న మల్లయ్య, ఎద్దులపూరి కృష్ణ, మారగోని ఆంజనేయులు, ప్రేమలో లింగస్వామి రెండాల లింగస్వామి, జిట్టా చంద్రకాంత్, ఎండి ఇబ్రహీం, సాగర్ల గోవర్ధన్, పాల శివ, తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురై విద్యార్థి మృతి

హుజూర్ నగర్ మే 04(ప్రజా జ్యోతి): మనస్థాపానికి గురై విద్యార్థి మృతి చెందిన ఘటన హుజూర్ నగర్ పట్టణంలో చోటుచేసుకుంది. ఎస్ఐ జి.ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన మేకపోతుల మణికంఠ తండ్రి వీరబాబు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు ఇంటర్ మొదటి సంవత్సరం చదివి పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఏప్రిల్ 29వ తారీఖున మద్యాహ్నం ఎలుకల మందు త్రాగగా, గమనించిన కుటుంబ సభ్యులు ఆదేరోజు హుజూర్ నగర్ ప్రభుత్వ హాస్పటల్ కు తీసుకెళ్లి అక్కడ నుండి మెరుగైన చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రశాంతి హాస్పటల్ కు తీసుకెళ్లిగా. వారు హైదరాబాద్ నిమ్స్ కి పంపించడం చికిత్స చేపిస్తుండగా చికిత్స పొందుతూ శనివారం రోజున తెల్లవారుజామున మృతి చెందాడని మృతుని బాబాయి మేకపోతుల సైదులు పిర్యాధు మేరకు కేసు నమోదుపరిచి ధర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## బిజెపి ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలలో వ్యతిరేకత

**అరుణ జ్యోతి**



చిట్యాల మే 04(ప్రజాజ్యోతి): పేద ప్రజలకు ముప్పై ఐదు ఏళ్ళు గా సేవ చేసే సిపిఎం అభ్యర్థి యం డి జహంగీర్ ను అత్యధిక ఓట్లతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అరుణ జ్యోతి విజ్ఞప్తి చేశారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో శనివారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఉపాధి హామీ పనులు చేసే కూలీలతో కలిసి మాట్లాడారు.పెరిగే ధరలను అదుపు చేయలేని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలలో వ్యతిరేకత పెరుగుతోంది అని అన్నారు.సిపియం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లో మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు.పేదల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే సిపిఎం అభ్యర్థి యం డి జహంగీర్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు శీలా రాజయ్య, గ్రామ మాజీ సర్పంచ్ బూరుగు క్రిష్ణ వేణి, విజయ్ కుమార్, మహిళా సంఘం నాయకురాలు పర్నె లక్ష్మమ్మ, వివిధ ప్రజా సంఘాల నాయకులు నర్సింహా, యాదమ్మ, పార్వతమ్మ, మంగమ్మ, జ్యోతి, మారయ్య సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లిలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ

భూదాన్ పోచంపల్లి, మే 04 (ప్రజాజ్యోతి): ప్రపంచ పర్యాటక గ్రామంగా ప్రసిద్ధిగాంచిన పోచంపల్లికి గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు వెన్ రెడ్డి సంధ్యా రాజు ఆధ్వర్యంలో 20 మందితో కూడిన ప్రతినిధుల బృందం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి సారధ్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా భూదాన్ గంగోత్రి వినోబా మందిరం సందర్శించి ఆచార్య వినోబాభావే యొక్క చారిత్రాత్మకమైనటువంటి చరిత్ర విషయాలను తెలుసుకున్నారు. ఆనాటి ముఖ్య ఘట్టాలకు సంబంధించిన ఫోటోలను తిలకించారు. బోధన్ గంగోత్రిలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని సందర్శించారు. చేనేత కార్మికుల ఇండ్లను సందర్శించి చేనేత బట్టల యొక్క ప్రాముఖ్యతను వారి యొక్క కష్టసుఖాలను అడిగి తెలుసుకుని ప్రతి ఒక్కరూ చేనేత బట్టలను వాడి మన యొక్క ఆరోగ్యం కాపాడుకోవాలని ,పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని, చేనేత కార్మికుల స్వాలంబన దిశగా ప్రయనిస్తూ స్వాభిమానం తో జీవించడానికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా చేనేత ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీబి కృష్ణారావు, వినోబా మందిరం బాధ్యులు కొ య్యడ నరసింహ గౌడ్ ఎలీషా మురళి ,ట్రస్మ నల్గొండ పట్టణ అధ్యక్షులు ఎండి అజీజ్ షరీఫ్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రతినిధులు డాక్టర్ ఉజ్జి ని మంజుల బొబ్బిలి సంధ్య. పోలోజు శ్రీలత, శోభారాణి, భవాని, నీరజ,మమత ,పుష్ప ,కీర్తన,ఝాన్సీ రాణి, జయ,నీరజ, రూప తదితరులు పాల్గొన్నారు.



## సాయి సిద్ధార్థ పాఠశాల విద్యార్థులను అభినందించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్



కొండ మల్లేపల్లి, మే 04, ప్రజా జ్యోతి: కొండ మల్లేపల్లి పట్టణంలోని సాయి సిద్ధార్థ పాఠశాలలో పదవ తరగతిలో 10 జిపిఏ పాయింట్లు సాధించిన విద్యార్థులను దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందు ముందు మరిన్ని విజయాలు సాధించాలి అని, విద్యార్థులందరూ భవిష్యత్తులో బాగా కష్టపడి చదివి డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, సైంటిస్టులుగా తయారై భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆశించారు. ఈ కార్యక్రమంలో కొండ మల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి, సిరాజ్ ఖాన్, పసునూరి యుగేందర్ రెడ్డి, ఎంపీటీసీ రాజు నాయక్, కిన్నెర హరికృష్ణ, పాఠశాల యాజమాన్యం సిహెచ్. ప్రభాకర్ రెడ్డి, ఎన్ శ్రీనివాస్ రెడ్డి, ఏ. రాజశేఖర్, వి. శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు రాజు, ప్రసాద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ లో ముగిసిన స్పర్ధ 2కె24 ఫెస్ట్ వేడుకలు

**టెక్నో ఫెస్ట్ లో అలరించిన వేడుకలు**




కోదాడ టౌన్ మే 4 ( ప్రజా జ్యోతి): కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో గత రెండు రోజుల నుండి నిర్వహిస్తున్న స్పర్ధ 2కె24 ఫెస్ట్ వేడుకలు శనివారం ముగిశాయని కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ చెప్పారు. రెండవ రోజు ఫెస్ట్ ముగింపు లో భాగంగా ప్రదర్శించిన ఫ్యాషన్ షో పాటలు, నృత్యాలు,అలరించాయి. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ డాక్టర్ నీలా సత్య నారాయణ సాంస్కృతిక పోటీల్లో విజేతలకు బహుమతులుఅందజేసి మాట్లాడారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించు కొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కళాశాల యాజమాన్యం అన్ని సదుపాయాలు కల్పిస్తుందన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల స్థాయిలో జాతీయ స్థాయిలో ఫెస్ట్ నిర్వహించడం కళాశాల కు గర్వ కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అడ్వాయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు ఏవో కృష్ణారావు,ఫెస్టు కన్వీనర్ లు డాక్టర్ ఎజాజ్, నరేష్ రెడ్డి హెచ్వోడీలు రమేష్, స్రవంతి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

**శాసనసభ్యులు జగదీశ్ రెడ్డికి మాజీమంత్రి దామోదర్ రెడ్డి బహిరంగ సవాల్.**



చివ్వెంల మే 04(ప్రజాజ్యోతి):పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివ్వెంల మండలం ఉర్లుగొండ, తుల్జారావుపేట, గుంపుల,తిరుమలగిరి,గుంజలూరు గ్రామాలలో పర్యటించిన మాజీమంత్రి,సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి పర్యటించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి అభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు.నాలుగు తరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని రాజకీయాల్లో ముందుకు సాగుతున్నామని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీతోనే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పున్న బిజెపి యువతను,నిరుద్యోగులను మోసం చేసిందన్నారు.దేవుని పేరు చెప్పుకొని బిజెపి పార్టీ రాజకీయాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం బీఆర్ఎస్ కంటే ముందే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో అంశాన్ని లేవనెత్తానని అన్నారు.తెలంగాణ రాష్ట్రం కోసం తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ఢిల్లీకి పిలిపించి కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అవుతుందని హామీ ఇచ్చారని,ఆ హామీ ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని చెప్పారు.టిఆర్ఎస్ నాయకులు ఉద్యమాలు చేస్తే తెలంగాణ రాష్ట్రం రాలేదని కాంగ్రెస్ పార్టీ ఇస్తేనే వచ్చిందన్నారు.చెప్పిన ప్రతి హామీని అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లక్ష్యమన్నారు.ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డి కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి చివ్వేంల మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మండలం మల్లమ్మ మృతి బాధాకరం

**జడ్పీటిసి సలహాదారులు**
**పసునూరి యుగేందర్ రెడ్డి**



కొండ మల్లేపల్లి మే 04 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన మండలం మల్లేష్ యాదవ్ మాతృమూర్తి మల్లమ్మ మృతి చెందడం బాధాకరమని కొండ మల్లేపల్లి జడ్పీటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు.శనివారం కొండమల్లేపల్లి మండలం కేంద్రంలో మల్లమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు.మల్లమ్మ మృతి వారి కుటుంబానికి తీరనిలోటని అన్నారు.ఆయన వెంట సంగేపు మురళి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే దేశ అభివృద్ధి సాధించగలం

**ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న శాసనసభ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి రఘు వీరా రెడ్డి**

నేరేడుచర్ల మే 4 (ప్రజా జ్యోతి) నేరేడుచర్ల మండలం లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న శాసనసభ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తం కుమార్ రెడ్డి పార్లమెంట్ అభ్యర్థి కందూరి రఘువీరారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోటే అభివృద్ధి సాధించగలమని నేరేడుచర్ల పట్టణం భారీ మెజార్టీతో విజయం సాధిస్తామని ఆరు గ్యారంటీలలో ఐదు గ్యారెంటీని పూర్తి చేశామని పది సంవత్సరాల నుంచి మోదీ %దీ=దా% ప్రభుత్వం ఏం చేసింది అన్నారు ప్రచారం పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు జానారెడ్డి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు జులకంటి రంగారెడ్డి నేరేడుచర్ల మండలం పార్టీ అధ్యక్షుడు కొణతం వెంకట్ రెడ్డీ పాల్గొన్నారు



## రాజ్యాంగ రక్షణ దీక్షలో పాల్గొన్న ఎస్సీ సెల్ నాయకులు

**నాగారం శంకర్**
**దర్గాయి హరి ప్రసాద్**






భువనగిరి,మే4 (ప్రజాజ్యోతి): భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు నాగరి గారి ప్రీతం ఆధ్వర్యంలో హైదరాబా దులోని,కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీభవన్లో జరిగిన, రాజ్యాంగ రక్షణ దీక్షలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు,దర్గాయి హరి ప్రసాద్ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ నాగారం శంకర్, తదితరులు పాల్గొని దీక్షలో పాల్గొన్న అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం అధ్యక్షులు రాజేష్ లిలోతీయా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నాగరి గారి ప్రీతం గార్లను పూలమాలలు కండువాలతో సత్కరించి దీక్షకు సంఘీభావం తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల, నాయకులు ఎనూతుల భాస్కర్,సురేష్, ఊదరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## వివాహిత అదృశ్యం

హుజూర్ నగర్ మే 04 (ప్రజా జ్యోతి): వివాహిత అదృశ్యమైన ఘటన మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో చోటుచేసుకుంది హుజూర్ నగర్ ఎస్సై జి.ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం బురుగడ్డ గ్రామానికి చెందిన నూకపంగు మంగమ్మ తన కుమార్తె త్రివేణిని 20 సం.రాలు వల్లభి గ్రామానికి చెందిన సురపెల్లి ఉపేందర్ కు ఇచ్చి వివాహం చేయగా, వారిరువురికి పూజా అను కుమార్తె జన్మించినది. పూజకు అనారోగ్యంగా ఉందని తన గ్రామమైన బూరుగడ్డకు వచ్చి ఉంటున్నది, 28 వ తారీఖున రోజున సాయంత్రం 7గంటల సమయంలో త్రివేణి పాల ప్యాకెట్ తెస్తానని తల్లితో చెప్పి కుమార్తె పూజా ను తీసుకొని ఎటో వెళ్ళిపోయినదని తన తల్లి పిర్యాధు ఇవ్వగా కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# కృష్ణ,గోదావరి జలాల్లో తెలంగాణకు ఒక్క చుక్క నీరు కూడా అన్యాయం జరగనివ్వను

ఇరిగేషన్ శాఖ మంత్రి గా మాట ఇస్తున్నా
నల్గొండ పార్లమెంట్ స్థానాన్ని భారతదేశంలో అన్ని నియోజకవర్గాల కంటే ఎక్కువ మెజార్టీ తో గెలిపించాలి.
రిజర్వేషన్ తొలగించడమే బిజెపి , ఆర్ఎస్ఎస్ ల ఆలోచన విధానం
రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



గరిడేపల్లి మే 04(ప్రజా జ్యోతి) : కృష్ణ ,గోదావరి జలాల పంపిణీ విషయంలో తెలంగాణ రాష్ట్రానికి ఒక్క చుక్క నీరు కూడా అన్యాయం జరగనివ్వనని ఇరిగేషన్ శాఖ మంత్రి గా మీకు మాట ఇస్తున్నానని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘు వీర్ రెడ్డి తో కలిసి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ , గోదావరి జలాల పంపిణీ విషయమై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నాడని కానీ ఇరిగేషన్ శాఖ వారి హయాంలోనే భ్రష్టు పట్టిపోయిందని అన్నారు. భారత దేశంలోని అన్ని లోక్ సభ నియోజకవర్గాల కంటే నల్గొండ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం ఎక్కువగా నమోదు అయినదని , అలానే నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘు వీర్ రెడ్డిని 542 పార్లమెంట్ స్థానాల కంటే అధిక మెజార్టీ తో గెలిపించి పార్లమెంట్ కు పంపించాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే , వారి హవా కొనసాగుతున్నప్పుడే ఆరు నెలల ముందే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని చెప్పానని అదే నిజమయిందని, ఇప్పుడు కూడా చెప్తున్నానని లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నాడని అన్నారు. లోకసభ ఎన్నికల తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని, ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇళ్లు మంజూరు చేసి ఇంటికి 2 లక్షల చొప్పున ఇస్తామని అన్నారు. ఎస్సీ, ఎస్టి, బీసీ ల రిజర్వేషన్ లు తొలగించడమే బిజెపి, ఆర్ఎస్ఎస్ ల ఆలోచన విధానమని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ,బీసీ ల రిజర్వేషన్ లు పెంచుతామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపుకు కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త ఒక సైనికుని గా కష్ట పడి పనిచేశారని, అలాగే పని చేసి నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని 5లక్షల మెజార్టీ తో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి,గరిడేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి, రాయిని గూడెం పాక్స్ జుట్టుకొండ సత్యనారాయణ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు గుండు రామాజీ గౌడ్, ఏం.సీతారాంరెడ్డి,ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు రంగనాథ్, కటకం రమేష్,ప్యాక్స్ మాజీ చైర్మన్ బంద నర్సిరెడ్డి ,మజీ జెడ్పీటీసీ లు బచ్చలకూరి మట్టయ్య,పెండెం శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరే కృష్ణ రెడ్డి, గరిడేపల్లి మండల యూత్ అధ్యక్షుడు బచ్చలకూరి కృష్ణ ప్రసాద్ ,పాక్స్ డైరెక్టర్ పెండెం ముత్యాలు ,ఎంపీటీసీలు సందీప్, పరమేష్,మండల మైనార్టీ నాయకులు చాంద్ మియా తదితరులు పాల్గొన్నారు.





# అతుల్ కుమార్ అంజాన్ మృతి పట్ల సంతాపం

కిసాన్ సభ జాతీయ నాయకుడు అతుల్ కుమార్ అంజాన్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్న రైతు సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు

చిలుకూరు మే 04 (ప్రజా జ్యోతి ): సిపిఐ పార్టీ, కిసాన్ సభ జాతీయ నాయకుడు అఖిల్ కుమార్ అంజన్ అనారోగ్యంతో మృతి చెందడం పట్ల శనివారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రైతు సంఘం జాతీయ నాయకుడిగా రైతులకు ఆయన చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, మండల అధ్యక్షుడు ముక్క వీరబాబు, జిల్లా మండల నాయకులు పిల్లుట్ల కనకారావు, జిల్లా శ్రీను, మేకపోతుల అంజయ్య, సిరాపురపు వెంకన్న, చిలువేరు సిద్ధార్థ, కొండా శివ, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడుతూ ఇంటింటి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



మోతె మే 4 ( ప్రజాజ్యోతి ): నల్గొండ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి శనివారం మోతె మండల పరిధిలోని గోపతండ గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గడపగడప ప్రచారంలో ఆయన ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి చేసే అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య,మాజీ సర్పంచ్ తిరుపతి నాయక్,అశోక్ రెడ్డి,గోపతండ గ్రామ శాఖ అధ్యక్షుడు శివ,మాజీ ఎంపిటిసి గుగులోతు శ్రీరాములు, భూక్యా నరేష్, భూక్యా బిక్కు, గుగులోతు కోక్య, తదితరులు పాల్గొన్నారు.





# పోలింగ్ బూత్ వద్ద సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

చిలుకూరు మండలం మాధవ గూడెం జీపీ లో పోలింగ్ కేంద్రంను పరిశీలిస్తున్న ఎంపీడీవో, ఏఎస్ఐ

చిలుకూరు మే 04 (ప్రజా జ్యోతి ): పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ బూత్ల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో గిరిబాబు సూచించారు. శనివారం మండలంలోని మాధవ గూడెం, రామచంద్ర నగర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో మంచినీటి సౌకర్యం, కరెంటు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంప్ ఏర్పాటు చేయాలని, దివ్యాంగుల ఓటర్లకు ట్రై సైకిల్లు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఆ సౌకర్యాలు కలగవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కవితా రెడ్డి, రాముడు, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాలిపోయిన హరితహారం చెట్లు

చిలుకూరు మండలం బేతవోలు రోడ్డులో మండుతున్న మంటలు

చిలుకూరు మే 04 (ప్రజా జ్యోతి): వరి కొయ్యలకు పలువురు రైతులు పొలాలకు నిప్పు పెట్టడంతో మండలంలోని బేతవోలు రోడ్డులో మంటలు మండిపోతున్నాయి. దీంతో శుక్రవారం రాత్రి ఈ రోడ్డు వెంట ఉన్న హరితహారం మొక్కలు మొత్తం పూర్తిగా కాలిపోయినాయి. రోడ్డు వెంట పెద్ద ఎత్తున మంటలు



రావడంతో ఆ రోడ్డు వెంట ప్రయాణించే వాహనదారులు భయభ్రాంతులకు గురైనారు. కొయ్యలకు నిప్పు పెట్టవద్దని వ్యవసాయ అధికారులు చెబుతున్న రైతులు వినడం లేదు. రైతులు పెట్టే మంటల వలన పొలాల దగ్గర ఉన్న మోటర్లు, వైర్లు, పైప్ లైన్ కాలిపోతున్నాయి.

# బాలసదనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ దాసరి హరి చందన

**బాలసదనం నిర్వహణ పట్ల సరైన శ్రద్ధ వహించని కారణంగా మాట్రిన్ సామ్రాజ్యం సస్పెండ్**
**బాలసదనం పర్యవేక్షకురాలుకి షోకాజ్ నోటీస్**
**హోం నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**
**జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన హెచ్చరిక**





నల్లగొండ మే 04(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించే బాలసదనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి సదనంలోని పిల్లలతో ముఖాముఖి మాట్లాడారు.......బాలసదనంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయని, ఏం చదువుతున్నారని, భోజనం ఎలా ఉందని వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలసదనం మొత్తం కలియతిరిగి నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై హోం సూపరింటెండెంట్ జయ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. బాలసదనం నిర్వహణ పట్ల సరైన శ్రద్ధ వహించని మ్యాట్రన్ సామ్రాజ్యాన్ని అప్పటికప్పుడే సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. బాలసదనం ఔట్సోర్సింగ్ ఉద్యోగులు వారిలో వారు కలహించుకోవడంతోపాటు, సదనం బాగోగులను పట్టించుకోకపోవడంపై తక్షణమే వారందరినీ సంబంధిత ఏజెన్సీకి సరెండర్ చేయాలని ఆదేశించారు. 3 రోజుల్లో బాల సధనం మొత్తం పరిశుభ్రంగా ఉంచాలని, లేనట్లయితే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

# రజక కులస్తులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**రజకులు కాంగ్రెస్ ఎంపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి**
**రాష్ట్రపౌరసరఫరాల నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హుజూర్ నగర్ మే 04 (ప్రజా జ్యోతి): రజక కులస్తులకు ప్రభుత్వం అండగా ఉంటుందనీ రాష్ట్రపౌరసరఫరాల నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర రజక సంఘం ఆధ్వర్యంలో రజకసంఘం జాతీయ కో ఆర్డినేటర్ కొల్లూరు మల్లేష్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి రజకుల సమస్యలపై చర్చించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రజక వృత్తిదారుల సమస్యల పరిష్కారానికై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నదని ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత రజక వృత్తి దారులు తమ దృష్టికి తెచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని పిలుపు కోరారు. కాంగ్రెస్ విజయానికి మద్దతు ఇస్తామని రజక సంఘం నాయకులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ ఎంపీపీ గుడెపు శ్రీనివాస్, రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి సత్తయ్య , దుగ్గి వర్మ, చిక్కుళ్ళ లింగయ్య రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జోరుగా బిఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం



మోతె మే 4( ప్రజా జ్యోతి ): నల్గొండ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్ అన్నారు.శనివారం మోతె మండల పరిధిలోని రాఘవాపురం ఎక్స్ రోడ్డు లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు దేవుళ్ళ మీద ఒట్టులు వేస్తూ నాటకానికి తెర తీస్తుందన్నారు. కాంగ్రెస్ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అగ్ని ప్రధాన కార్యదర్శి రాఘవపురం ఎంపిటిసి మద్ది మసూద్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కారింగుల సత్యనారాయణ గౌడ్, కారింగుల శ్రీనివాస్, బీక్య తండా గ్రామ శాఖ అధ్యక్షులు సైదా నాయక్, మాజీ సర్పంచ్ కృష్ణ, బిక్షం, సామ ప్రభాకర్ రెడ్డి, రవి, రాముడు, రాములు, రామ్ రెడ్డి, భద్రయ్య, కనకయ్య, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**మతిస్థిమితం లేని మహిళగా గుర్తింపు**

మునగాల ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి): మునగాల మండలం వెంకట్రాంపురం గ్రామ శివారులో శనివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో దాచేపల్లి నాగయ్య అనే వ్యక్తి యొక్క వ్యవసాయ భూమిలో గుర్తుతెలియని మతిస్థిమితం లేని మహిళ (50) మృతదేహం లభించింది. ఆమె గత కొన్ని రోజుల నుండి మతిస్థిమితం కోల్పోయి ఇదే ప్రాంతంలో తిరుగుతున్నది అని అక్కడ ఉన్న స్థానికులు తెలియజేశారు ఎండ తీవ్రత తట్టుకోలేక చనిపోయి ఉండొచ్చు అని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మునగాల ఎస్సై వెంకన్న గౌడ్ తెలియజేశారు.

# ప్రమాదవశాత్తు కాలు జారిపడిన వ్యక్తి మృతి

అనంతగిరి మే4వ(ప్రజా జ్యోతి): ప్రమాదవశాత్తు కారు జారి పడిన వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గొండ్రియాల గ్రామానికి చెందిన జల్ల రామకృష్ణ వయస్సు 42 సంవత్సరాలు వృత్తిరీత్య వ్యవసాయ పనులు చేస్తున్నాడన్నారు. రోజు మాదిరిగానే గ్రామ సరిహద్దులో ఉన్న తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లినట్లు తెలిపారు. వ్యవసాయ బావి వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి ఈత రాక మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య జల్ల ఉమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.






# పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియా ప్రకటన లపై ప్రత్యేక నిఘా

**జిల్లా ఎస్పి చందనా దీప్తి**

నల్లగొండ మే 04(ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయడంలో భాగంగా సోషల్ మీడియాలో పెట్టే వివిధ పోస్ట్ ల పైన నిరంతరం సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా పర్యవేక్షిస్తున్నమని జిల్లా ఎస్పి చందనా దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైన సామాజిక మాధ్యమాల్లో వాట్స్ అప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రం, యూ ట్యూబ్, మొదలగు వాటిని వేదికగా చేసుకుని సంబంధిత రాజకీయ పార్టీలపై, వ్యక్తుల పట్ల అనుచిత వ్యాఖ్యలు, విద్వేష పూరితమైన పోస్ట్ లు, ద్వేష పూరిత ప్రసంగాలు,మత, కులాల పరంగా రెచ్చ గొట్టే పోస్ట్ లు,అసత్య ప్రచారాలు చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో తప్పుడు పోస్టులను పెడితే తగిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా పై నిబంధనలు ఉల్లంఘిస్తే ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రకారం సెక్షన్ 188, 505(2) ఆఫ్ ఐపీసీ, మరియు ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 123 మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ 2000 సంబంధిత సెక్షన్ల ప్రకారం చర్యలు తీసుకోబడుతాయని అన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సూర్యాపేట జిల్లాలో 6.81 కోట్లు సీజ్

**సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**




సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 04 (ప్రజాజ్యోతి):పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఒక ప్రకటనలో తెలిపినారు.అంతరాష్ట్ర సరిహద్దు వెంట నిఘా ఉంచాం, సరిహద్దు వెంట, రామాపురం %ఇ% రోడ్డు వద్ద, మట్టపల్లి బ్రిడ్జి వద్ద, దొండపాడు వద్ద, పులిచింతల ప్రాజెక్ట్ వద్ద, చింత్రియాల వద్ద, బగ్గమాదారం వద్ద అంతరాష్ట్ర ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి అక్రమ రవాణా అడ్డుకుంటున్నం అన్నారు.ఆంధ్రా రాష్ట్ర అధికారులతో సమన్వయంతో పని చేస్తున్నాం అన్నారు.అలాగే అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ లకు అనుబంధంగా అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లు ఎన్ హెచ్ 65 పై టేకుమట్ల వద్ద, బీమారం వద్ద.పాతతిరుమలగిరి వద్ద,వెలిషాల వద్ద,మామిల్లగుడెం వద్ద,శాంతినగర్ వద్ద చిల్లేపల్లి వద్ద, కుంటపల్లి వద్ద ఏర్పాటు చేశాం అన్నారు.పారామిలిటరీ సిబ్బంది,ఇతర శాఖలకు చెందిన స్థాయికి అధికారుల సహాయంతో జిల్లా అంతటా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాము అన్నారు.

**స్వాధీనం వివరాలు**

ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 2 కోట్ల 70 లక్షల నగదు,17 లక్షల విలువ గల మద్యం,30 వేల విలువగల గంజాయి,1 కోటి 14 లక్షల విలువగల ఆభరణాలు,1 కోటి 4 లక్షల విలువగల ఇతర విలువైన ఎలక్ట్రానిక్,దుస్తువులు,ఇతర వస్తువులు సీజ్ చేశాం అన్నారు.అలాగే ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో 1 కోటి 74 లక్షల విలువగల మద్యం సీజ్ చేశారు.జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 6 కోట్ల 81 లక్షల వివవ సీజ్ చేయడం జరిగినది అని ఎస్పి తెలిపినారు.